అంజన్న జయంతి ఉత్సవాలు ప్రారంభం

మద్దిమడుగు అంజన్నను దర్శించుకున్న మాజీఎమ్మెల్యే గువ్వల దంపతులు

అమ్రా బాద్, ఏప్రిల్ 10 : ఈ నెల 12వ తేదీన హనుమాన్ జయంతి పురస్కరించుకొని పదర మండలంలోని మద్దిమడుగు గ్రామంలో వెలసిన పర్వత ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ఆలయ అధికారులు ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజు గురువారం గణపతి పూజ, అంకురార్పణ తదితర కార్యక్రమాలను ఈవో నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ రాములునాయక్, అర్చకులు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న గువ్వల దంపతులు

ఆంజనేయ స్వామి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆయన సతీమణి అమలతో కలిసి గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని కోడోనిపల్లిలో కొద్దిరోజుల క్రితం పిడుగుపాటుకు మృతిచెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీను, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్, రాంబాబు, వెంకటయ్య, ముత్యాలు, శరత్‌యాదవ్, ఎల్లయ్యయాదవ్, అంజి, వెంకటేశ్, తారాసింగ్, శ్రీను శారద పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శ

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 10 : మండలంలోని రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను బీఆర్ఎస్ జిల్లాధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజు దవాఖానకు తరలించిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. శుక్రవారం మద్దిమడుగు పర్యటన ముగించుకొని అచ్చంపేటకు తిరుగు పయనమైన ఆయనకు రోడ్డుపై కారు, బైక్ ఢీకొని గాయాలై బాధితులు కనిపించారు. తన కారును ఆపి వివరాలు తెలుసుకొని వెంటనే దవాఖానకు తరలించాలని ఎస్సై రమాదేవిని కోరారు.

ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు రాంబాబు, అమీనొద్దీన్, సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పెద్ద రథోత్సవం

సిరుసనగండ్లలో పెద్దరథోత్సవంలో పాల్గొన్న భక్తులు

చారకొండ, ఏప్రిల్ 10 : అపర భద్రాదిగా పేరుగాంచిన సిరుసనగండ్ల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో అంగరంగా వైభవంగా కొనసాగుతుంది.

ఉత్సవాల్లో భాగంగా గురువారం తెల్లవారుజామున పెద్దరథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్సై శంషొద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామశర్మ, ఈవో ఆంజనేయులు, మేనేజర్ నిరంజన్, అర్చకులు లక్ష్మణ్‌శర్మ, మురళీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

భూముల నష్టపరిహారం కేటాయించాలి

మాట్లాడుతున్న బైరాపూర్ మాజీ సర్పంచులు

వెల్దండ ఏప్రిల్ 10 : డిండి-నార్లాపూల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్ నిర్మాణానికి భూ సేకరణలో భాగంగా కోల్పోయిన బైరవ ఆలయ భూములు 3.20 ఎకరాల నష్టపరిహారం ఆలయ అభివృద్ధికి మాత్రమే కేటాయించాలని బైరాపూల్ మాజీ సర్పంచులు దార్లకుమార్, యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ రమేశ్‌గౌడ్ అన్నారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారం దేవదాయ శాఖకు ఏకపక్షంగా కేటాయించడం సరైంది కాదన్నారు. బైరవ ఆలయానికి సరైనరోడ్డు మార్గంలేదని, ఆలయ నిర్మాణం జరగాల్సి ఉందని తెలిపారు. ప్రజల సమక్షంలో సంబంధిత అధికారులు ప్రజలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని, లేనిచో బైరవుడి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, ఉపాధ్యక్షుడు సత్యనారిగౌడ్ తదితరులు ఉన్నారు.

జిల్లా కేంద్రంలో గాలి వాన

జిల్లాకేంద్రంలో వర్షం పడుతున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 10 : జిల్లా కేంద్రంలో రాత్రి 7:30గంటల సమయంలో ఈదురుగాలులు వీస్తూ ఓ మోస్తరువర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, గాలులతో అరగంట పాటు కురిసిన వర్షానికి పట్టణంలోని పలు కాలనీలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఉరుములు, మెరుపులు గాలులతో రాత్రి 9గంటల వరకు వర్షం కురిసింది.

తిమ్మాజిపేటలో భారీ వర్షం

తిమ్మాజిపేట, ఏప్రిల్ 10 : మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో ప్రారంభమైన వర్షం దాదాపు అరగంటపాటు కురిసింది. కాగా తీవ్ర వేసవి ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు వాతావరణం చల్లబడటంతో కొంత మేర ఉపశమనం కలిగింది.

Government of Telangana :: Panchayat Raj Engineering Department
OFFICE OF THE DISTRICT PANCHAYATHRAJ ENGINEER, PIU.DIVISION, NAGARKURNOOL
Chit Short Tender Notices DB/ATO/01/2025-26, Date:10-04-2025

Sl.No.	Mandal	Name of the work	Name of the grant	Estimated Cost (Rs. in lakhs)	Remarks
1.	Kalwakurthy	Construction of Compound wall in KGBV School at Kalwakurthy Head Quarters and Municipality, Nagarkurnool (D)	CDP	10.00	
2.	Kalwakurthy	Package No.1 Comprising (2) works 1) Infrastructure Development 2) Construction of Under Ground Drainage from Khaseem house to Damodhar Goud house at Ward No. 18 at Kalwakurthy (V&M)	DMFT	9.00	
3.	Kalwakurthy	Construction of Compound wall to Sampu at BHK Colony of Indra Nagar (240 Houses) in Kalwakurthy town.	2 BHK	4.00	
4.	Nagarkurnool	Special Repairs & Renovation to Panchayath Raj Guest House at Nagarkunool.		10.00	

Last date for receipt of application : 15-04-2025 upto 5.00PM
Issue of Tender Shedules : 15-04-2025 upto 5.00PM
The Tenders will be received 16-04-2025 upto 3.00PM
Opening of Tenders : 16-04-2025 upto 3.30PM
Cost of Tender Shedules Rs.1500/- in favour of DPRE PIU.DIVN.NGL
Cost of 1% EMD in favour of DPRE PIU.DIVN. Nagarkurnool
Further details can be obtained for Dist. Panchayath Raj Engineer PIU Division, Nagarkurnool, Nagarkurnool District.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ధాన్యం కొనుగోలుకు 234 కేంద్రాలు

- 9లక్షల90వేల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలుకు అంచనా
- కేంద్రాల్లో పటిష్టంగా ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ సంతోష్

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 : జిల్లాలో రబీలో ధాన్యం కొనుగోలుకు 234 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, వాటి ద్వారా 2లక్ష90వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అంచనా వేసినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. సన్న బియ్యానికి దొడ్డు బియ్యానికి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో రబీలో వరి ధాన్యం కొనుగోలుపై అదనపు కలెక్టర్ అమరేందర్, ఆయా శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 2024-25కి గాను రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గ్రేడ్-ఎ రకం ధాన్యం క్వింటాకు రూ.2,320, సాధారణ వరి రకానికి రూ.2,300, సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500లు బోనస్ చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 15వ తేదీలోగా 234 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన నాటినుంచి మిల్లులకు తరలించే వరకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సన్నబియ్యానికి దొడ్డు బియ్యానికి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని తాగునీరు, షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ట్యాబ్‌లో ఏ రోజుకు ఆరోజు ఎంట్రీ చేయాలని, ఏవైన ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే ఉన్న తాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా తూకంలో మోసం లేకుండా చూడాలని, గన్నీ బ్యాగుల కొరత ఉండరాదని, ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 : జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ను గురువారం కలెక్టర్ బదావత్ సంతోష్ సందర్శించారు. గురువారం సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయిలో పలు పార్టీల నాయకులతో కలిసి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్కు వేసిన షీల్‌ను పరిశీలించి పోలీసుల బందోబస్తును పర్యవేక్షించారు. అనంతరం అక్కడి రికార్డులను పరిశీలించి సందర్శించిన ట్లుగా సంతకాలు చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రవికుమార్, కల్పన పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 10 : మండలంలోని కల్వకోలు గ్రామంలో వాసవీ, వని తాక్ల బ్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధానకార్యదర్శి శ్రీలత మాట్లాడుతూ.. గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతారాణి, శ్రీదేవి, రాధిక, కుసుమ, నిర్మల, హారిక, సుప్రియ, సౌమ్య, రజిత, లక్ష్మీ, రాధా తదితరులు ఉన్నారు.

నర్సరీల పరిశీలన

ఊర్కొండ, ఏప్రిల్ 10 : మండలంలోని రాచాలపల్లి గ్రామంలో ఉన్న నర్సరీని గురువారం నాడు ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బ్యాగుల్లో మొలకెత్తిన మొలకలను ఇతర బ్యాగుల్లోకి మార్చాలని ఇదివరకే డీఆర్‌డీవో చెప్పిన ఇంతవరకు మార్చకపోవడంపై ఎంపీడీవో గ్రామ కార్యదర్శిపై మండిపడ్డారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భారతమ్మ పాల్గొన్నారు.

నీళ్ల దానం గొప్పది

బల్మూరు, ఏప్రిల్ 10 : అన్నిదానాల్లో నీళ్ల దానం చాలా గొప్పదని ఎంపీడీవో రాఘవులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో చలివేంద్రంప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మణ్, ఖదీర్, తిరుపతయ్య ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

వెల్దండ, ఏప్రిల్ 10 : బస్టాండ్‌ఆవరణలో గురువారం పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం తాసీల్దార్ కార్తిక్‌కుమార్, ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మిడోడైరెక్టర్ వెంకటయ్యగౌడ్, మాజీసర్పంచ్ భూపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు మోతిలాల్, శ్రీను, ఎంపీవో లక్ష్మణ్, కార్యదర్శి గిరి గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

రఘుపతిపేటను సందర్శించిన ఎంపీడీవో

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 10 : మండలంలోని రఘుపతిపేట గ్రామాన్ని ఎంపీడీవో వెంకట్రాములు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి భారతమ్మ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చారకొండ, ఏప్రిల్ 10 : మండలంలోని ఎర్రవెల్లి గ్రామంలో అనారోగ్యంతో ఏకుల మహేశ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ప్రకాశ్, బాల్‌రాం, నాగయ్య, రాజు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

తాడూరు, ఏప్రిల్ 10 : మండలంలోని అల్లాపూల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ పొందిన టీపీవోగా ఎంపికైన సందర్భంగా గురువారం యూపీఎస్ అల్లాపూర్‌లో ఎంపీడీవో ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వంగూరు, ఏప్రిల్ 10 : ఉమ్మడి జిల్లాలోని తలకొండపల్లిలో స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించే భీమ్ దీక్ష ముగింపు సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మండల కన్వీనర్ కాశన్న ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల13న స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించే భీమ్ దీక్ష ముగింపు సభకు ప్రజలు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో వెంకటయ్య,గెల్వయ్య పాల్గొన్నారు.

రాజీవ్ యువవికాసంపై అవగాహన

అమ్రా బాద్, ఏప్రిల్ 10 : పదర మండల కేంద్రంలోని రైతువేదికలో రాజీవ్ యువ వికాస పథకంపై అవగాహన సదస్సును ఎంపీడీవో వెంకటయ్య ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి ఫిరంగి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని ఈ పథకంలో యువతీయువకులు తమకు ప్రావీణ్యం ఉన్న యూనిట్ల కొరకు ఎస్సీ, ఎస్టీ, మైనిర్టీ వారు మీ సేవ నందు దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రవీణ్, దశరథం, చిన్న చంద్రయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ఉప్పునుంతల, ఏప్రిల్ 10 : 5వ తరగతి గురుకుల ప్రవేశపరీక్షలో మొదటిరౌండ్ సీట్ల కేటాయింపు ఫలితాల్లో బాలుర ప్రాథమిక పాఠశాల నుంచి ఏడుగురు విద్యార్థులు సీట్లు సాధించడంతో వారిని గురువారం ఉపాధ్యాయులు అభినందించారు. అక్షర, తన్వి, పూజిత, కీర్తన, భవ్యశ్రీ, వరుణ్‌తేజ్, మహేందర్‌గౌడ్ ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హెచ్ఎం శ్రీనివాసులు, వెంకటేశ్, చందన, సంగీత అభినందించారు.

రూప్లాతండా పాఠశాలను తెరవాలి

బిజినేపల్లి, ఏప్రిల్ 10 : మండలంలోని గౌరారం తండా పంచాయతీలో మూసిన రూప్లాతండా పాఠశాలను మళ్లీ తెరవాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఆధ్వర్యంలో విద్యా శాఖ కార్యాలయం సూపరింటెండెంట్ శైలజకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాఠశాలలో 12 విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నప్పటికీ మధ్యలోనే మూసివేయడం ఎంత వరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో సాయిబాబు, మధు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

సామాన్యులపై పెనుభారం

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అశోక్
- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనలు

బల్మూరు : నార్సాయపల్లిలో కట్టెలపొయ్యితో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

బిజినేపల్లి, ఏప్రిల్ 10 : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అశోక్ డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలోని రహదారి కూడలిలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం అధికారంలోకి రాక ముందే సిలిండర్ ధర రూ.405 ఉండేదని, ప్రస్తుతం రూ.930లకు ధరలను పెంచిందన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, మల్లేశ్, శివ ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, ఏప్రిల్ 10 : కేంద్రప్రభుత్వం ఇంధనం ధరలను పెంచడం వల్ల సామాన్యుల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని, వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని మండల బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. క్యూడాయిల్ ధరలు తగ్గినా దేశంలో కేంద్రం ఇంధనం ధరలు పెంచుతూ పోతుందన్నారు. పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెపోయి యిలు వచ్చే పరిస్థితి దాపురించిందన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, ఏప్రిల్ 10 : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి అని సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ.. సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షుడు నరేశ్, నాయకులు ఆంజనేయులు, ప్రవీణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వంటగ్యాస్ ధరలు తగ్గించాలి

బల్మూరు, ఏప్రిల్ 10 : కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలన్ని సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌నాయక్ అన్నారు. గురువారం నార్సయపల్లిలో ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ధరలను తగ్గించకుంటే రానున్న రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లాలఅహ్మద్, బాలు, భాస్కర్, శ్రీరామ్, కృష్ణ, ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, ఏప్రిల్ 10 : పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ దళిత విభాగం నాయకులు కుమార్‌మాదిగ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్రం సామాన్య మానువులపై గ్యాస్ ధరలను పెంచిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ దళిత నాయకులు తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 10 : గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కల్వకోలులో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దశరథం మాట్లాడుతూ.. కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. కార్యక్రమంలో శంకర్, సత్తి, శివుడు, నాగేంద్రం, వెంకటస్వామి పాల్గొన్నారు.

అచ్చంపేటలో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

బిజినేపల్లిలో ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

రోడ్లిలా.. ప్రయాణమెలా..?

- ఆర్టీసీ బస్సు డిపో ఎదురుగా గుంతలుగా మారిన రహదారి
- కంకరతేలి ప్రమాదంగా మారిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రోడ్డు

కంకరతేలి ప్రమాదకరంగా మారిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రహదారి



ఆర్టీసీ డిపో ఎదురుగా గుంతలమయంగా రహదారి

కల్వకుర్తి, ఏప్రిల్ 10 : కొత్త రోడ్లు దేవుడెరుగు..పాత రోడ్లు మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీంతో వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తా నుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన రోడ్డులో ఆర్టీసీ బస్సు డిపో ఎదురుగా రోడ్డు గోతుల మయంగా మారింది. చాలా రోజుల నుంచి ఆర్టీసీ డిపో ఎదురుగా రోడ్డు దెబ్బతిన్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సీఎం రేవంత్‌రెడ్డి కల్వకుర్తి వచ్చిన సందర్భంగా సబ్ రిజిస్ట్రేషన్, ఎస్సీ గురుకుల ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా పాఠశాలకు వెళ్లే రోడ్డులో కంకరపోసి గోతులు పూడ్చేశారు. సీఎం పర్యటన తర్వాత అధికారులు ఆ రోడ్డు గురించి మర్చిపోయారు. రాక్‌సాండ్ తేలిపోవడంతో కంకర బయటకు తేలిపోయింది. వాహన చోదకులకే కాకుండా నడవడానికి కూడా ఇబ్బందిగా మారింది. ఇబ్బందికరంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేయకుండా ప్రాధాన్యత లేని ప్రదేశాల్లో రోడ్లు వేస్తేన్నారనే విమర్శలను అధికారులు మూటగట్టుకుంటున్నారు. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని వాహన చోదకులు, కల్వకుర్తి వాసులు డిమాండ్ చేస్తున్నారు.

పరీక్షలకు సన్నద్ధం చేయాలి

లింగాల,ఏప్రిల్ 10 : విద్యార్థులను ఫైనల్ పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. గురువారం మండలంలోని మగ్దూంపూర్, సూరాపూల్, జీలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 10 : పట్టణంలో వరిదేల ప్రాథమిక పాఠశాలను ఎంఈవో ఇమాన్యూయల్ అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థి బడికి రావడం లేదని ఉపాధ్యాయురాలు కోపంతో కొట్టడంతో చేతికి గాయమైందని విద్యార్థి తండ్రి ఫిర్యాదుతో ఎంఈవో విచారణ చేపట్టారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన ఘటన గురించి చర్చించారు. ఘటనకు బాధ్యులైన ఉపాధ్యాయులాలను మందలించామన్నారు.

ఎంపీ సుడిగాలి పర్యటన

ఊర్కొండ, ఏప్రిల్ 10 : మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మండలంలో సుడిగాలి పర్యటించింది. గురువారం రాత్రి 7గంటలకు చేరుకుని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయాగ్రామాల్లో ఎంపీ నిధులతో వేసిన సీసీ రోడ్లు తదితర కార్యక్రమాల్లో ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి ఇంటిపై దౌర్జన్యం

ఖాదర్‌పషా ఇంటి ముందు నల్లాను కూల్చివేసిన దృశ్యం

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 10 : కొల్లాపూర్ మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ 5వ వార్డు ఇన్‌చార్జీ ఖాదర్ పాషా ఇంటి ఎదుట ఉన్న నల్లాను మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ భర్త ఖాదర్ గురువారం సాయంత్రం దౌర్జన్యంగా జేసీబీతో కూల్చారు. ఇంట్లో మహిళలు చిన్నపిల్లలు ఉండడంతో భయాందోళన గురి చేశారని ఖాదర్‌పాషా ఆవేదన వ్యక్తం చేశారు. మా ఇంటి ఎదుట 30 సంవత్సరాలుగా ఉన్న తాగునీరు నల్లాను తనపై కక్ష సాధింపు చర్యగా వైస్ చైర్‌పర్సన్ భర్త దౌర్జన్యంగా కూల్చడం జరిగిందని ఖాదర్‌పాషా పేర్కొన్నారు. ఇంటి పెద్దలు ఎవ్వరు లేని సమయంలో మహిళలు, చిన్న పిల్లలు భయాందోళనకు గిరిచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి అనుచరులు బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

డ్రైనేజీని పునరుద్ధరించాలి

- సీపీఎం ఆధ్వర్యంలో రిలేదీక్షలు

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు కందికొండ గీత

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 10 : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో దాదాపు 30ఏండ్ల క్రితం నిర్మించిన డ్రైనేజీ నిర్మాణం పూర్తిగా దెబ్బతిని పూడికతో నిండ